క్లుప్తంగా

ప్రాణం విలువ గుర్తించాలి


మాట్లాడుతున్న ప్రొఫెసర్ సతీష్

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థులు ప్రాణం విలువ గుర్తించాలని సాయిడెంటల్ కళాశాల ప్రొఫెసర్ సతీష్ అన్నారు. చిలకపాలెం సమీపంలోని శ్రీ శివానీ ఇంజినీరింగ్ కాలేజీలో 'ప్రమాదాల నియంత్రణలో యువత పాత్ర' అన్న అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలన్నారు. మన ప్రాంత రోడ్లకు అనువైన బైక్‌లు, సీసీ సామర్థ్యం మాత్రమే ఎంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.టి.చంద్రశేఖర్, టీపీఓ డాక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో విధులు నిర్వహించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాదరావు

జి.సిగడాం : సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, అధికారులు సమన్వయంలో విధులు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని డీసీఎంఎస్ డైరెక్టర్ నక్క ప్రసాదరావు కోరారు. శనివారం గెడ్డకంచరాంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు పి.మంగమ్మ, మండల మహిళా నాయకురాలు నక్క హేమలత, పంచాయతీ కార్యదర్శి కూనిబిల్లి కోటి, వీఆర్‌ఓ పొట్నూరు జగన్నాథం, ఇంజినీరింగ్ అసిస్టెంట్ గిడిజాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 14 మంది ఎంపిక


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలో శ్రీ వేంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం చెన్నైకు చెందిన మిత్సుబ కంపెనీ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. 41 మంది ట్రిపుల్‌ఈ, మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు హాజరుకాగా, 14 మంది ఎంపికయ్యారు. వీరికి రూ.2.2 లక్షల వార్షిక వేతనం, వసతి సౌకర్యాలు కల్పించనున్నారు. కంపెనీ ప్రతినిధులు ప్రభాకర్, రాహుల్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ రమణ మూర్తినాయుడు అభినందించారు.

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్యే కిరణ్


ధర్మాన కృష్ణదాస్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కిరణ్

రణస్థలం: వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడిగా మూడో సారి నియమితులైన మాజీ డిప్యూటీ సీఎం, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌ను ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ స్వగ్రామంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు ఎస్‌ఎంపురం పీఏసీఎస్ చైర్మన్ సనపల నారాయణరావు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కె.వి.వి.సత్యనారాయణ, డీసీఎంఎస్ డైరెక్టర్ నక్క ప్రసాద్, నాయకులు మంత్రి శ్రీను, పాత్రుని రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లోకి సంక్షేమ పథకాలు


మాట్లాడుతున్న ఎంపీపీ మొదలవలస చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి పిలుపునిచ్చారు. ఎస్‌ఎంపురం, కేశవరావుపేట గ్రామాల్లో శనివారం సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామ వలంటీర్లతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ మూగి శ్రీరాములు, మండల పార్టీ కన్వీనర్ ముద్దాడ శంకర్, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు మురళీధర్‌బాబా, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, మండల యువత అధ్యక్షుడు కొత్తకోట సూర్యారావు, నాయకులు నేతింటి సత్యనారాయణ, అలికాన భాస్కరరావు, కూన అప్పలనాయుడు, ఎంపీటీసీ కింతలి ఈశ్వరరావు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో గ్రామ స్వరాజ్యం


జి.సిగడాం :గెడ్డకంచరాంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

- ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కిరణ్


రణస్థలం: యర్రవరంలో గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. శనివారం జి.సిగడాం మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 ఏళ్ల క్రితం గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ఇప్పుడు చూస్తున్నామన్నారు. ప్రతి పల్లె అన్ని రంగాలల్లో అభివృద్ధి చెందేందుకు అవసరమైన విద్య, వైద్యం, తాగునీరు, సాగునీరుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

వాంద్రంగి గ్రామంలో జల్‌జీవన్ పథకం ద్వారా వాటర్ ట్యాంకు నిర్మాణం పనులు, రైతుభరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. చెట్టుపొదిలాం గ్రామంలో జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా నిర్మించిన ఇంటింటి కుళాయిలను ప్రజలకు అంకితం చేశారు. గెడ్డకంచరాంలో జల్‌జీవన్ మిషన్ ఇంటింటి కుళాయి పనులకు శంకుస్థాపన, రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మీసాల సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యులు కాయల రమణ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, మండల మహిళా కన్వీనర్ కంది రమాదేవి, సర్పంచులు భూపతి సురేష్‌కుమార్, పంచిరెడ్డి లలితాకుమారి, డీసీఎంఎస్ డైరెక్టర్ నక్క ప్రసాదరావు, ఎంపీటీసీ పట్నాన శాంతి, పరసరాపు మంగమ్మ, డీఈఈలు ఎన్.సీతంనాయుడు, పైడి సూర్యనారాయణ, ఏఈఈలు శ్రీవల్లి, బగాది భాగ్యలక్ష్మి, ఏఓ వై.శారద, ఏపీఓ చోళ్ల సత్యనారాయణ, ఏపీఎం రెడ్డి రామకృష్ణంనాయుడు, సర్పంచులు బుడారి లక్ష్మణరావు, వడిశ మహేశ్వరరావు, బత్తుల వెంకటకృష్ణారావు, బాణాన సూర్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ బూరాడ చిన్నారావు, పల్లేటి సన్యాసిరావు, తిరుమరెడ్డి గౌరీశంకరరావు, నాయకులు పిల్లల శివకుమార్, ఇ.గోవిందరావు, నల్లి తవిటినాయుడు, బత్తుల సన్యాసిరావు, శ్రీనివాసరావు, భూపతి రమణమూర్తి, డోల కిరణ్‌కుమార్, దానకర్ణ, బాలి అప్పలసూరి, వెంకటరమణ, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పక్కా భవనాలే అభివృద్ధికి నిదర్శనం

రణస్థలం: ప్రజలకు అభివృద్ధి ఫలాలు, సంక్షేమ ఫథకాలు సత్వరమే అందించాలనే దృఢ సంకల్పంతో గ్రామాల్లో పక్కా ప్రభుత్వ భవనాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెలకొల్పారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం మండలం యర్రవరం పంచాయతీలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ. 21.80 లక్షల వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం, రూ.12.00 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, రూ.17.50లక్షలతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బీహెచ్ దుర్గారావు, తహసీల్దార్ ఎస్.కిరణ్‌కుమార్, ఇన్‌చార్జి ఎంపీడీఓ వి.ధనుంజయరావు, పంచాయతీ రాజ్ డీఈ సీతంనాయుడు, ఏడీఏ శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల నాయకులు మహంతి పెదరామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, చిల్ల వర్షిణి రెడ్డి, పిల్ల ఆనందరావు పాత్రుడు, గొర్లె తిరుపతినాయుడు, గొర్లె అప్పలనర్సునాయుడు, మహంతి చినరామినాయుడు, గురాన మానస, బడి రాంబాబు, యర్రవరం సర్పంచ్ బోనెల అప్పయ్యమ్మ, ఎంపీటీసీ బోనెల చిన్న, బోనెల చంద్రశేఖర్, బిక్కవోలు వెంకటరమణ, యామల కృష్ణ, అయ్యప్పరమణ, నాగవరపు గోవింద, అల్లాడ నాగేశ్వరరావు, బోనెల రవి, చిల్ల తాతారావు, కంబపు చిన్నయ్య, రాఘవ, గోవింద, లంక సీతంనాయుడు, రెడ్డి అప్పలనాయుడు, మిందిజనార్దన్‌రెడ్డి, జగ్గరోతు రాజారావు, బాసి రమణ, వాసు, రమణ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు


గోశాలను ప్రారంభిస్తున్న ట్రస్ట్ బోర్డు సభ్యులు, దాతలు

అరసవల్లి: నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తున్న అరసవల్లి పుణ్యక్షేత్రంలో మరిన్ని సౌకర్యాల కల్పన దిశగా పాలక మండలి చిత్తశుద్ధితో పని చేస్తోందని ట్రస్ట్ బోర్డు ఎక్స్‌అఫీషియో మెంబర్, ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ ప్రకటించారు. శనివారం ఆదిత్యాలయ ప్రాంగణంలో సుమారు రూ.8.50 లక్షలతో నిర్మించిన మినరల్ ఆర్వో ప్లాంట్, భవన సముదాయం, సుమారు రూ.6 లక్షలతో నిర్మించిన విశాల గోశాలను ఆయా నిర్మాణ దాతల సమక్షంలో పాలకమండలి సభ్యులతో కలిసి ప్రారంభించారు. దాతలు కలిదిండి నర్సింహరాజు, పెద్దిన కాళిదాస్, ద్వారపు అజిత్‌కుమార్ దంపతులు మినరల్ ఆర్వో ప్లాంట్, గోశాలల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు మండవిల్లి రవి,ద్వారపు అనూరాధ, జలగడుగుల శ్రీనివాస్, మైలపల్లి లక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ కృష్ణమాచార్యులు, నేతేటి హరిప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాల వద్ద రైతుల ఆందోళన


పైపులైన్ తవ్వకాలు చేపడుతున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్ : వరిపంట సాగు చేసే పొలాల వద్ద గెయిల్ సంస్థ నిర్వాహకులకు వ్యతిరేకంగా శనివారం థైతులు ఆందోళన చేపట్టారు. సింగుపురం రెవెన్యూ పరిధిలో రోణంకి గ్రామానికి చెందిన రైతులు గుండ దామోదర వెంకట నర్సింగరావు, గుండ హరీష్, బాన నర్సింగరావుకు చెందిన రెండు ఎకరాలు 13 సెంట్ల విస్తీర్ణంలో వరి నాట్లు వేశారు. సదరు రైతులకు ఎటువంటి నోటీసులు అందించకుండా గ్యాస్ పైప్‌లైన్ (గ్యాస్ అథారిటీ ఆఫ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో) మరమ్మతులు చేయడంతో వారంతా అడ్డుకున్నారు. గెయిల్ సంస్థ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి తమకు ఎటువంటి నష్టపరిహారం అందలేదని విలేకరులకు వెల్లడించారు. దీనిపై గెయిల్ సంస్థ ప్రతినిధులను సంప్రదించగా నష్టపరిహారం అందించినప్పటికీ సదరు రైతులు తిరస్కరించారని తెలిపారు.

శతక పద్యాలతో మానసిక వికాసం


పద్యాల పోటీ నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: శతక పద్యాలు చదవడం ద్వారా విద్యార్థుల్లో మానసిక వికాసం వెల్లివిరుస్తుందని శ్రీకాకుళం ఎన్‌టీఆర్ ఎంహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ దేవదత్తానంద్ అన్నారు. గిడుగు రామ్మూర్తి జయంతి వారోత్సవాలలో భాగంగా శనివారం విద్యార్థులకు శతక పద్య ధారణ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ శతక పద్యాల ధారణ ద్వారా మానసిక వికాసంతో పాటు నైతిక విలువలు పెరుగుతాయన్నారు. తెలుగు పండిట్ చాడ శ్రీనివాస్ మాట్లాడుతూ పద్య పఠనం ద్వారా జ్ఞాపకశక్తి మెరుగవుతుందన్నారు.కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని సుజాత, చంద్రకళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన భవనానికి భూమిపూజ


చిట్టిపూడివలసలో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న జి.వి.స్వామినాయుడు

శ్రీకాకుళం కల్చరల్: రిమ్స్ సత్యసాయి అన్నపూర్ణ నిత్యాన్నదాన పథకం ఆధ్వర్యంలో చిట్టిపూడివలసలో అన్నదాన పథక భవన నిర్మాణానికి శనివారం భూమిపూజ నిర్వహించినట్లు అధ్యక్షుడు గంగుల రమణబాబు తెలిపారు. గురజాడ విద్యాసంస్థల అధినేత జి.వి.స్వామినాయుడు తల్లిదండ్రులు గుండ్రెడ్డి జగ్గునాయుడు, గౌరమ్మ దంపతులు జ్ఞాపకార్థం స్థలం ఉచితంగా అందించి భవన నిర్మాణం చేపడుతున్నారని చెప్పారు. పథకం ద్వారా ఇప్పటికే అక్కడ 200 మంది వృద్ధులకు క్యారేజీల ద్వారా ఆహారం అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పథకం ఉపాధ్యక్షుడు సూర రామచంద్రరావు, జోనల్ కన్వీనర్లు వి.నారాయణరావు, పాణి, ట్రస్టు సభ్యులు డాక్టర్ ఎన్.సీతన్నాయుడు, దామోదర్, రుషికేష్, అన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత


బ్రోచర్లతో న్యాయవాదులు, బ్రహ్మకుమారీలు

శ్రీకాకుళం పాతబస్టాండ్: సత్సంకల్పంతో ముందుకు సాగితే అంతా మంచే జరుగుతుందని జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ని సూర్యారావు అన్నారు. బార్ అసోసియేషన్ భవనంలో శనివారం ప్రజాపిత బ్రహ్మకుమారీలు, ఐశ్వర్య విద్యాలయ సంస్థ సభ్యులు బి.కె.శారద సౌజన్యంతో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి పొన్నాడ రాము, బీసీ అడ్వకేట్స్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆగూరి ఉమామహేశ్వరరావు, బార్ కౌన్సిల్ స్టేట్ మెంబర్ గేదెల వాసుదేవరావు, న్యాయవాదులు వాన కృష్ణచంద్, కూన అన్నంనాయుడు, బి.వి.రమణ, పి.మల్లిబాబు, ఎస్.కృష్ణంరాజు, ఎన్ని రమేష్, అంబటి ప్రకాష్‌రావు, కొయ్యాన అప్పారావు, బ్రహ్మకుమారీలు జయలక్ష్మి, నిర్మల, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీతాపతి సేవలు చిరస్మరణీయం


సీతాపతి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని కలెక్టర్ కార్యాలయం రోడ్డులో ఉన్న ప్రశాంతి వృద్ధ జనాశ్రమం నిర్మాణానికి ఉచితంగా స్థలం కేటాయించిన విగ్రహదాత పేర్ల సీతాపతి విగ్రహావిష్కరణ శనివారం జరిగింది. సీతాపతి కుటుంబ సభ్యులు పేర్ల నవీన్, సంతోష్, రమాదేవి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమం అధ్యక్షుడు కొంచాడ సోమేశ్వరరరావు మాట్లాడుతూ సీతాపతి సేవలు చిరస్మరణీయమన్నారు. అనంతరం వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు యు.వి.రమణ, బి.ఎ.ఎల్.ప్రసాద్, డి.పార్వతీశం, మోహన్‌రావు, ప్రియంవద సూర్యారావు, మేనేజర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యంతో చదవాలి


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా

శ్రీకాకుళం: విద్యార్థులు లక్ష్యంతో చదవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాకుళం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంచి స్పర్శ, చెడు స్పర్శ, సోదరభావం, దేశభక్తికి సంబంధించి శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు పట్ల వేరే ఆలోచనలు రానీయకూడదన్నారు. వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనదన్నారు. పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు, జిల్లా ఒకేషనల్ విద్యాశాఖాధికారి, ఉప విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ పూడి జనార్దనరావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సన్యాసినాయుడు, హైస్కూల్ హెడ్ మాస్టర్లు, న్యాయవాదులు అన్నెపు సత్యనారాయణ, మెట్ట సత్యనారాయణ పాల్గొన్నారు.

క్రీడా పరికరాల వితరణ


క్రీడా పరికరాలను అందిస్తున్న పూర్వ విద్యార్థులు

జి.సిగడాం: మండలంలోని డి.ఆర్.వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992–93 బ్యాచ్ పూర్వ విద్యార్థులు శనివారం రూ.20 వేలు విలువైన క్రీడా పరికరాలను ప్రధానోపాధ్యాయుడు మీసాల కూర్మినాయుడుకు అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బెవర రామునాయుడు, కుమరాపు చంద్రన్నాయుడు, బాసి శ్రీనివాసరావు, మునగపాటి శ్రీనివాసరావు, తుమ్మల శ్రీనివాసరావు, ఇ.రమేష్‌కుమార్, డోల త్రినాథరావు, వినోద్, అర్జున్, శంకర్, బలరాం, వాసు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సేవలో క్యాంపస్ కాప్స్


ఏడు రోడ్ల కూడలి వద్ద ఎస్‌ఐ లక్ష్మణరావుతో కలిసి ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్న విద్యార్థినులు

శ్రీకాకుళం క్రైమ్ : ఎస్పీ జి.ఆర్.రాధిక ప్రవేశపెట్టిన క్యాంపస్ కాప్స్ ఫేజ్–2లో భాగంగా శనివారం నగరంలోని పలు కూడళ్లలో విద్యార్థులు ట్రాఫిక్ సేవలో పాల్గొన్నారు. రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ నాగిరెడ్డి లక్ష్మణరావు ఆధ్వర్యంలోని పోలీసు సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులతో కలిసి అభ్యుదయ డిగ్రీ కళాశాల, సన్ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు 17 మంది పాల్గొని వాహనచోదకులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు శేషు, సాయికృష్ణ, మహిళా హోంగార్డులు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

వెంకన్నకు విశేష పూజలు


పూజలందుకుంటున్న వేంకటేశ్వరుడు

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతిపేటలోని నారాయణ తిరుమల కొండపై వెలసిన వేంకటేశ్వర ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సుప్రభాతసేవ, అష్టోత్తర శతనామాలచే భక్తుల గోత్రనామాలతో పూజలు జరిగాయి. వెంకట రామానుజ సేవాళం ఆధ్వర్యంలో సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణ నిర్వహించారు.

మానవత్వానికి ప్రతీక మదర్ థెరిస్సా


శ్రీకాకుళం పాతబస్టాండ్: జ్యోతిబాపూలే పార్కులో మదర్ థెరిస్సా విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న వివిధ సంఘాల నేతలు


శ్రీకాకుళం కల్చరల్: రెడ్‌క్రాస్ భవనంలో మదర్ థెరిస్సాకు నివాళులు


శ్రీకాకుళం అర్బన్: గాంధీ స్మృతివనంలో మదర్‌థెరిస్సా విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న డాక్టర్ కృష్ణమోహన్, కమిటీ ప్రతినిధులు

మానవత్వానికి, నిస్వార్థ సేవకు ప్రతిరూపంగా మదర్ థెరిస్సా నిలుస్తారని వక్తలు పేర్కొన్నారు. శనివారం మదర్ థెరిస్సా 113వ జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. థెరిస్సా సేవలను వక్తలు కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్